గ్యారెంటీ సీఎం కేసీఆరే..

- అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న బీఆర్ఎస్
- గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ, దొంతి మాటలకు మోసపోవద్దు
- మాధవరెడ్డి, రేవూరి నీతిమాలిన కుట్రలను తిప్పికొట్టాలి
- బీఆర్ఎస్‌కు ఓటు వేస్తేనే అభివృద్ధికి ఆటంకం ఉండదు
- నర్సంపేటలో 50 వేల మెజార్టీతో గెలుస్తా
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ధీమా
- పెద్దికి బ్రహ్మరథం పట్టిన గ్రామాలు

నెక్కొండ మండలం పనికరలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ, నవంబర్ 7: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, పరుగులు పెడుతున్న అభివృద్ధికి కేసీఆరే గ్యారెంటీ ముఖ్యమంత్రి అని, సరైన గ్యారెంటీలు లేని కాంగ్రెస్ పార్టీని, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని నమ్మి ప్రజలు మోసపోవద్దని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. మండలంలోని రామన్నకుంటతండా, టేకులకంటతండా, అమీన్‌పేట, పనికర, దీక్షకుంట, దేవునితండా, సీతారాంపురం, ముదిగొండ, హరిశ్చంద్రుతండా, బంజరుపల్లి, వాగ్యానాయక్‌తండా, మూడుతండా, గొల్లపల్లి, చంద్రుగొండలో మంగళవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దికి ప్రజలు బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ప్రజా ఆశీస్సులతో ప్రచారయాత్ర ఉప్పెనలా సాగింది. ప్రతి గ్రామం, తండాలో డప్పుచప్పుళ్ల మధ్య ర్యాలీ నిర్వహించారు. దీంతో గ్రామాలన్నీ గులాబీమయమయ్యాయి. ఊరు వాడ ఏకమై ప్రజలు ఆశీర్వదించారు. ర్యాలీలో ప్రజలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఒకరంటే మరొకరికి గిట్టదని, అభివృద్ధి ఎలా జరుగుతదో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. గ్రామాల్లో దొంతి, రేవూరి వల్ల నాయకులు, ప్రజలు ఘర్షణ పడ్డారని, నేడు వారు ఒక్కటై నీతిమాలిన కుట్రలకు తెరలేపారని వివర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలంటున్నాడని, సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారని, ఏది కావాలో ప్రజలే తేల్చుకోవాలని సూచించారు. తెలంగాణ సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలంటే మరోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు.

అభివృద్ధిలో అగ్రపథాన..

తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఐదేళ్లలో నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపానని పెద్ది అన్నారు. దొంతి, రేవూరి కాలంలో జరిగిన అభివృద్ధి ఏపాటిదో ప్రజలకు తెలుసునన్నారు. తాను మారుమూల పల్లెలు, తండాలకు సైతం రోడ్లు వేయించానని, మౌలిక వసతులు కల్పించానని చెప్పారు. రైతులు అకాల వర్షాలకు పంట నష్టపోతే ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం ఇప్పించానని గుర్తుచేశారు. 50 శాతం సబ్సిడీపై నియోజకవర్గంలోని రైతులకు రూ. 75 కోట్ల విలువైన వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, పరికరాలు మంజూరు చేయించానని వివరించారు.

ప్రతిపక్షాల ఉనికే లేదు..

నియోజకవర్గంలో ప్రతిపక్షాల ఉనికే లేదని పెద్ది ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే వస్తున్నారని విమర్శించారు. తాను 50 వేల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రచార ర్యాలీలో ఎంపీపీ జాటోత్ రమేశ్, జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, నెక్కొండ, రెడ్లవాడ, సూరిపల్లి సొసైటీల చైర్మన్లు రాము, సంపత్‌రావు, దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్, సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సూరం రాజిరెడ్డి, కట్కూరి నరేందర్‌రెడ్డి, గుంటుక సోమయ్య, సర్పంచ్‌లు ఆలకుంట సురేందర్, పింగిళి విజయా మోహన్‌రెడ్డి, విజయా ప్రతాప్‌సింగ్, రాజమ్మ, విజయా వెంకన్న, స్వరూప-రవి, శైలాజా ప్రభాకర్, చంద్రమౌళి, వీరూనాయక్, విజయా వెంకన్న, రవీందర్, నాయకులు గాదె భద్రయ్య, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే, గొల్లపల్లి, చంద్రగొండ గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నియోజ కవర్గ ఎన్నికల పరిశీలకుడు వీ ప్రకాశ్, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదు

నర్సంపేట: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదని, ఆ పార్టీ నాయకుల మాటలను ఎట్టి పరిస్థితిలో నమ్మొద్దని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 18వ వార్డు లెనిన్‌నగర్‌కు చెందిన కార్యకర్తలు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదని విమర్శించారు. గతంలో చాలాసార్లు కాంగ్రెస్‌కు ప్రజలు అధికారమిచ్చారని గుర్తుచేశారు. ఆ సమయంలో ప్రజలను నయవంచన చేసింది హస్తం పార్టీ కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో పెండెం రమేశ్, అన్న రాజు, బొజ్జ సన్నీ, వేమునూరు రాజు, పొన్నాల మోహం, కడారి అనిల్, గౌరబోయిన సదానందం ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, రాయరాకుల సారంగం పాల్గొన్నారు.

నర్సంపేటరూరల్: చంద్రయ్యపల్లి నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నర్సంపేటరూరల్/నల్లబెల్లి: బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన 15 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే పెద్ది సమక్ష్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామానికి చెందిన ఇప్ప నాగులు, ఎలకంటి శ్రీను, వీరమల్ల స్వామి, మిడిగొండ చంద్రమౌళి, వంగ రవితోపాటు మరికొంత మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మళ్లీ ఆశీర్వదిస్తే నర్సంపేటను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, సర్పంచ్ బరిగెల లావణ్య-కిశోర్‌కుమార్, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జర్పుల వీరన్న, నాయకులు సుంకరి సంతోష్‌రెడ్డి, నాగరాజు, రాజన్న పాల్గొన్నారు. అలాగే, నల్లబెల్లి మండలంలోని ఆసరవెల్లి, నందిగామ, ముచ్చింపుల, గొల్లపల్లి, నల్లబెల్లి, రాంపూర్, మేడెపల్లి గ్రామాలకు చెందిన 200 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారిలో బొట్ల పవన్, కొయ్యడ కుమారస్వామి, సత్పల రాజ్‌కుమార్, ఆవుల మహేందర్, బీజేపీ వార్డు మెంబర్ ప్రదీప్‌కుమార్, జినుకల నరేశ్, మేకల నరేశ్, నాగెల్లి ప్రణీత్, సీపీఐఎంఎల్ ప్రజాపంథ డివిజన్ నాయకుడు కందిక రమేశ్‌తోపాటు పలువురు దళితులతోపాటు బీజేపీ, కాంగ్రెస్ నుంచి మరో 180 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, నాయకులు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, రాజేశ్వర్ రావు, శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ సురేశ్‌రావు, క్లస్టర్ ఇన్‌చార్జి ప్రభాకర్‌రావు, తిరుపతినాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

బీఆర్ఎస్‌కు ఎల్‌హెచ్‌పీఎస్ సంపూర్ణ మద్దతు

రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్‌సింగ్‌నాయక్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 7: రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు లంబాడా హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎల్‌హెచ్‌పీఎల్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్‌సింగ్‌నాయక్ స్పష్టం చేశారు. ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కమిటీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో జరిగింది. ఈ సందర్భంగా పూల్‌సింగ్‌నాయక్ మాట్లాడుతూ 25 ఏళ్ల ఎల్‌హెచ్‌పీఎస్ ఉద్యమాన్ని టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ ఎన్నడూ పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ లంబాడీల ఉద్యమాన్ని గుర్తించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని తండాలు, గూడేలను జీపీలు చేసి గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెంచిందన్నారు. పోడు భూములకు పట్టాలిచ్చి ఎల్‌హెచ్‌పీఎస్ డిమాండ్లను నెరవేర్చిందని, అందుకు సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలుపుతూ, కృతజ్ఞతగా ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దుతు ఇవ్వాలని తీర్మానించినట్లు వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి.వసంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ ప్రవీణ్, రాష్ట్ర కార్యదర్శి బానోత్ సునీల్, రాష్ట్ర నాయకులు బోడ రమేశ్, అజ్మీరా వెంకట్, భూక్యా బాలాజీ, అజ్మీరా సమ్మయ్య, వినోద్, నరేందర్, సోమేశ్వర్, సాయికుమార్, హథీరామ్ పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల ఎన్సీసీ విద్యార్థుల ప్రతిభ

హనుమకొండ, నవంబర్ 7: ఆర్ట్స్ కళాశాల ఎన్సీసీ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని కేయూ వీసీ ప్రొఫెసర్ టి.రమేశ్ తెలిపారు. హైదరాబాద్‌లో అక్టోబర్ 27 నుంచి ఈ నెల 5 వరకు నిర్వహించిన ఎన్సీసీ ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ పోటీల్లో సాంస్కృతిక విభాగంలో ఎన్సీసీకి చెందిన 19 మంది విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించారన్నారు. వీరిని మంగళవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అభినందించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హనుమంతు, ఎన్సీసీ అధికారి డాక్టర్ స్వామి పాల్గొన్నారు.

నాలుగో రోజు 10 నామినేషన్లు

తూర్పు 1, పశ్చిమ 3, వర్ధన్నపేట 2, నర్సంపేట 2, పరకాలలో 2 దాఖలు

వరంగల్/హనుమకొండ/వర్ధన్నపేట/నర్సంపేట, నవంబర్ 7: నాలుగో రోజు మంగళవారం వరంగల్, హనుమకొండ జిల్లాల్లో నామినేషన్ల పర్వం కొనసాగింది. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషాకు స్వతంత్ర అభ్యర్థిగా సంద్ర జాన్సన్ నామినేషన్ పత్రాలు అందజేశారు. బుధవారం నన్నపునేని నరేందర్ ఒక సెట్ నామినేషన్ వేయనున్నట్లు సమాచారం. వరంగల్ పశ్చిమలో మూడు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి ఎల్.రమేశ్ తెలిపారు. బీజేపీ నుంచి రావు పద్మ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్(ఏఐఎఫ్‌బీ) నుంచి పెండెం రాఘవరావు, స్వతంత్ర అభ్యర్థి నుంచి ఒక నామినేషన్ అందినట్లు ఆయన చెప్పారు. వర్ధన్నపేట ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు, బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్ తరపున రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకడేకు నామినేషన్ పత్రాలు అందించారు. అలాగే, నర్సంపేటలో మహ్మదాపురం గ్రామానికి చెందిన పెంచాల శ్రీనివాస్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి నామినేషన్ పత్రాలు అందించారు. అంతేకాకుండా పెద్దారపు రమేశ్ తన రెండో సెట్ నామినేషన్ వేశారు. పరకాలలోని ఆర్టీవో కార్యాలయంలో బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు, స్వతంత్ర అభ్యర్థిగా గీసుకొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన అందె కుమారస్వామి ఆర్వో శ్రీనివాస్‌కు నామినేషన్ పత్రాలు అందించారు.

నేటి తరానికి మార్గదర్శం సీవీ రామన్ ప్రసంగం

మాట్లాడుతున్న నిట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 7: నిరంతర పరిశోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞానశాస్త్ర సాగరాన్ని మథించివేస్తాయంటూ రామన్ చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా పని చేస్తుందని వరంగల్ నిట్ ప్రొఫెసర్ ఏ రామచంద్రయ్య అన్నారు. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ బహుమతి అందుకున్న భారతరత్న సీవీ రామన్ జయంతి సందర్భంగా కాకతీయ ప్రభుత్వ కళాశాలలో మంగళవారం భౌతిక రసాయనశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ముఖ్యవక్తగా వరంగల్ ఎన్ఐటీ ప్రొఫెసర్ ఏ రామచంద్రయ్య పాల్గొని 'రామన్ ఎఫెక్ట్ ఫలితం' అంశంపై ప్రసంగించారు. ఒక పదార్థంలో ఉన్న అణువుల నిర్మాణ శిల్పం తెలుసుకోవడానికి, పరిశ్రమల్లో కృత్రిమ రసాయనిక సమ్మేళనాల పరిశీలనకు, వైద్యరంగంలో అవసరమయ్యే మందుల విశ్లేషణకు రామన్ ఫలిత ప్రభావం ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజారెడ్డి, అధ్యాపకులు బి.రమేశ్, మసూద్ అహ్మద్, కందాల సత్యనారాయణ, బి.శ్రీనివాస్, అలీషాల అశోక్, బి.రాజు, నరేందర్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

APGVB we are with you!
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
న్యూ శ్యాంపేట శాఖ, హనుమకొండ జిల్లా, రీజినల్ ఆఫీస్ : వరంగల్

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, న్యూ శ్యాంపేట్ శాఖ, హనుమకొండ జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత: **శ్రీమతి కర్రె పద్మ, భర్త లేట్ రాజు, మరియు శ్రీ కర్రె శివకుమార్, తండ్రి: లేట్ రాజు, శ్రీ కర్రె శశికుమార్, తండ్రి లేట్ రాజు**, R/o. H.No. 1-9-16/3, దీన్‌దయాళ్ నగర్, హంటర్ రోడ్, హనుమకొండ-506001 వారికి **17-06-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **16-06-2023** నాటికి **రూ. 16,39,040/- (పదహారు లక్షల ముప్పై, తొమ్మిదివేల నలబై రూపాయలు మాత్రమే)** మరియు **17-06-2023** నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ|| వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద ఆతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **03 నవంబర్, 2023న** నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవైని లావాదేవీలు **16-06-2023** నాటికి **రూ. 16,39,040/- (పదహారు లక్షల ముప్పై, తొమ్మిదివేల నలబై రూపాయలు మాత్రమే)+** మరియు దానిపై వడ్డీ వ్యయాలు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, న్యూ శ్యాంపేట్ శాఖ, హనుమకొండ జిల్లా** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

వరంగల్ అర్బన్ జిల్లా, హనుమకొండ రెవెన్యూ గ్రామం, సర్వే నం. 967 మరియు కాజీపేట్ మండలం (గతంలో హనుమకొండ), శ్యాంపేట్ జాగీర్ రెవెన్యూ గ్రామం, సర్వే నం. 578 మొత్తంలో 151.33 చ.గజాలు లేదా 126.53 చ.మీటర్ల విస్తీర్ణం, ఖాళీ ప్లాట్ నం. 36 (పార్ట్) మరియు **సరిహద్దులు: తూర్పు:** ఎం. స్వప్నప్రియకు అమ్మిన విక్రయదారు ప్లాట్ నం. 36 (పార్ట్), **పడమర:** ఇతరుల ప్లాట్ నం. 35, **ఉత్తరం:** 50'-00'' వెడల్పు రోడ్, **దక్షిణం:** లక్ష్యయ్య భూమి.

తేది: 03-11-2023
ప్రదేశం: వరంగల్
అకౌంట్ నం.: HL 73187927483

సం/-
అధీకృత అధికారి/రీజినల్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్.